**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 73 బుధవారం, జూన్ 12, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

## దేశంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కార్

### పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాంలు

### మహిళా సంఘాలకు స్టిచింగ్ బాధ్యతలు



హైదరాబాద్ : పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నేరవేరబోతోంది. దీంతో రేవంత్ సర్కార్ దేశంలోనే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్లయ్యింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందించేందుకు యూనిఫాం స్టిచింగ్ పనులు పూర్తయ్యేలా మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రణాళిక బద్దంగా వ్యవహరించారు. మహిళా సంఘాలకు స్టిచింగ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించినప్పటి నుంచి, ఎప్పటికప్పుడు అధికారులను, మహిళా సంఘాలను సమన్వయ పరుస్తూ గడువు లోగా పాఠశాలకు యూనిఫాంలు చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మొదటి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్షం నేరవేరనుంది. అందుకే స్టిచ్చింగ్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు అప్పగించారు. యూనిఫాం స్టిచింగ్ పనులను దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించినందుకు మంగళశారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మహిళ సంఘాల తరుపున మంత్రి సీతక్క ధన్యవాదములు తెలిపారు. సకాలంలో పనులు పూర్తి చేసేలా వ్యవహరించిన మహిళా సంఘాలు, ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, పిర్ అండ్ ఆర్‌డి, సీఈఓ సర్ఫ్, కల్లెక్టర్లు, సర్ఫ్ అధికారులకు, డిఆర్డిఒ, అడిషనల్ డిఆర్డిఒ, డిపిఓలు, సిసిలు, ఇతర అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ కి సిద్ధం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాంశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు మొదటి రోజే అందజేస్తారు. గతంలో స్టిచ్చింగ్ పనులను పరిమిత సంఖ్యలో టైలర్లకు అప్పగించడం వల్ల, యూనిఫాంలు ఆలస్యమయ్యేవి. పాఠశాల ప్రారంభమైన మూడు నాలుగు నెలల వరకు విద్యార్థులకు యూనిఫాంలు అందేవి కావు. ఈ సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు స్టిచింగ్ పనులను అప్పగించింది. దీంతో పాటు రూ. 50 ఉన్న కుట్టు కూలీని రూ. 75 కు ప్రభుత్వం పెంచింది. దీంతో మహిళా సంఘాలు యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులను సవాలుగా తీసుకోని, సకాలంలో పూర్తి చేయగలిగాయి. రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళా సంఘ సభ్యులు ఉండగా 18,000 విలేజ్ ఆర్గనైజేషన్లు ఉన్నాయి. వారికి 15, 30,603 (ఒక జత) యూనిఫామ్ లు కుట్టాలని ప్రభుత్వం ఆదేశించగా ఇప్పటివరకు 90 శాతం యూనిఫాంలు సిద్ధమయ్యాయి. మహిళా సంఘాలు సహాయకులుగా ఈ పనిని చేసినందుకు ప్రభుత్వం తరుపున మంత్రి వారిని అభినందించారు. ఇందుకు గాను మహిళా సంఘాలకు సుమారు రూ. 50 కోట్ల స్టిచ్చింగ్ ఆదాయం ప్రతి సంవత్సరం సమకూరుతుంది. భవిష్యత్తులో కూడా మహిళ సంక్షేమా కార్యక్రమాల ద్వారా, మరిన్ని ఆదాయం పరమైన పనులు అప్పగించడం జరుగుతుందని మంత్రి అన్నారు. దానితో పాటు రెండవ జత, వారికి అందజేయడానికి సందిద్దంగా ఉన్నామన్నారు. మునుముందు ఇతర ప్రభుత్వ స్టిచింగ్ పని కూడా స్వయం సహాయక సంఘాలకు మా ద్వారా అందించబడుతుందని మంత్రి తెలిపారు.



## ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు విషయంలో కేసీఆర్‌కి నోటీసులు

**కేసీఆర్ కి నోటీసులు పంపిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి**

**ఈ నెల 30వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ**

**జులై 30 వరకు సమయం కోరిన బీఆర్ఎస్ అధినేత**

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంతో పాటు ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై నిర్ణయాల్లో భాగస్వాములైన ప్రస్తుత, మాజీ అధికారులను జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ గతకొద్ది రోజులుగా విచారిస్తోంది. దీనిలో భాగంగా ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో తాజాగా మాజీ సీఎం కేసీఆర్ కి నోటీసులు జారీ అయ్యాయి. కేసీఆర్ కి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నోటీసులు పంపారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. ఈ నెల 30వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, కేసీఆర్ జులై 30 వరకు సమయం కోరడం జరిగింది. ఇక ఇప్పటికే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పరాజయంతో సతమతమవుతున్న బీఆర్ఎస్ అధినేతకు ఇప్పుడు ఈ నోటీసులు జారీ కావడం మరో గట్టి షాక్ అనే చెప్పాలి.

## అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలి: పవన్

**రాష్ట్ర ప్రజలు కూటమికి అద్భుత మెజారిటీ ఇచ్చారన్న పవన్**

**5 కోట్ల మంది ప్రజలు మన పాలనపై ఆశలు పెట్టుకున్నారని వివరణ**

**కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని వ్యాఖ్య**



రాష్ట్రంలో అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 175 సీట్లకుగాను అద్భుత మెజారిటీతో 164 సీట్లలో విజయం సాధించిందని, అలాగే లోక్ సభ ఎన్నికల్లోనూ 25 సీట్లకుగాను 21 ఎంపీ స్థానాలను కూటమి గెలుచుకుందని చెప్పారు. మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో కూటమి శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కూటమి విజయం యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. కూటమి అంటే ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో కలసికట్టుగా చూపించామని చెప్పారు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు కూటమి మంచి పాలన అందిస్తుందని నమ్మకం పెట్టుకున్నారని జనసేనాని గుర్తుచేశారు. అందువల్ల కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని సూచించారు.



## తప్పు చేసినవారిని వదిలిపెట్టబోను: చంద్రబాబు

**తప్పు చేసినవాడిని క్షమించి వదిలిపెడితే అది అలవాటుగా మారుతుందన్న చంద్రబాబు**

**తప్పు చేసినవాళ్లకు చట్టపరంగా శిక్ష పడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య**

**విధ్వంస, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు**

తప్పు చేసినవారిని వదిలిపెట్టబోనని టీడీపీ అధినేత చంద్రబాబు హెచ్చరించారు. "తప్పు చేసినవాడిని క్షమించి, పూర్తిగా వదిలిపెడితే అది అలవాటుగా మారుతుంది. తప్పు చేసినవాళ్లకు చట్టపరంగా శిక్ష పడాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో విధ్వంస, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలి. పదవి వచ్చిందని విర్రవీగొద్దు. వినయంగా ఉండాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా చంద్రబాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా తాను బుధవారం నాలుగోసారి ప్రమాణం చేయబోతున్నానని.. రేపటి ప్రమాణానికి ఉన్న ప్రాధాన్యత వేరని అన్నారు. రాష్ట్రాభి వృద్ధికి ప్రధాని హామీ ఇచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో మనపై బాధ్యత పెరిగిందన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించడమే కాకుం డా, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని చెప్పారని బాబు గుర్తు చేశారు. జనసేన, బీజేపీతో పొత్తు కలిసొచ్చిందన్నారు. ఇక పవన్, తాను కలిసి జిల్లా పర్యటన చేశామన్నారు. అటు బీజేపీ కూడా రాష్ట్రంలో పర్యటించారని, విజయవాడలో కూటమి రోడ్ షోను మోదీ అభినం దించారని గుర్తుచేశారు. తాను ఎప్పుడూ రాగద్వేషాలకు అతీతంగా పనిచేశానని పేర్కొన్నారు. తనకు ప్రజాహితమే తెలుసన్నారు.



## 'మోదీ కా పరివార్' బలాన్నిచ్చింది... ఇక ఆ నినాదాన్ని తొలగించండి: ప్రధాని మోదీ

సార్వత్రిక ఎన్నికల సమయంలో 'మోదీ కా పరివార్' సోషల్ మీడియా నినాదం మనమంతా ఒక్కటేనని సమర్థవంతంగా చాటి చెప్పిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇక, ఇప్పుడు దీనిని తొలగించాల్సిందిగా ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. ఈ నినాదం ఎన్నికల సమయంలో బలాన్ని ఇచ్చిందన్నారు. ప్రజలు వరుసగా మూడోసారి ఎన్డీయేకు మెజార్టీ ఇచ్చారని పేర్కొన్నారు. తద్వారా నిరంతరం దేశ అభివృద్ధి కోసం పని చేయాలని తమను ఆదేశించారన్నారు. మనమంతా ఒకే కుటుంబమనే సందేశాన్ని ఇచ్చిన ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని... ఇప్పుడు ఆ నినాదాన్ని తొలగించాలని కోరారు. దీంతో డిస్‌ప్లే మారవచ్చును కానీ దేశ పురోగతి కోసం పరిశ్రమిస్తోన్న కుటుంబంగా మన బంధం మాత్రం బలంగా... అలాగే ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో మోదీకి కుటుంబం లేదని బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ విమర్శించారు. దీనికి మోదీ కౌంటర్ ఇచ్చారు. ఈ దేశమే నా కుటుంబమని ఆయన వ్యాఖ్యానించారు. దీంతో బీజేపీ ముఖ్య నాయకులు సహా ఎంతోమంది మోదీ కా పరివార్ అనే నినాదాన్ని ఎక్స్ ఖాతాలో తమ పేరు పక్కన యాడ్ చేసుకున్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి (DPO),డివిజనల్ పంచాయతీ అధికారి(DLPO) మండల పంచాయతీ అధికారి (MPO),పంచాయతీ కార్యదర్శి పై పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ఫిర్యాదు



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 11: జిల్లా పంచాయతీ అధికారి,డివిజనల్ పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారి,పంచాయతీ కార్యదర్శి ల పై పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ఫిర్యాదు చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హుజూరాబాద్ మండల పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత 4 నెలల నుండి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,పలు అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో జిల్లా పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాల పై జిల్లా కి సంబంధించిన జిల్లా కలెక్టర్ గారితో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదు.అట్టి నిర్మాణాల పై మండల స్థాయి అధికారులు విచారణ జరిపి 4 నెలలు గడిచినా జిల్లా పంచాయతీ అధికారుల దగ్గరి నుండి స్పందన లేకపోవడం తో అక్రమ నిర్మాణాల చేపడుతున్న వారికి అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నందున వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.




## కూనూరులో శ్రీ రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యూనియన్ ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం కూనూరు గ్రామంలో ట్రాక్టర్ యునియన్ ఎన్నుకోవడం జరిగింది.శ్రీ రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యునియన్ పేరుతో యూనియన్ ఎన్నుకోవడం జరిగింది. 1.యూనియన్ కమిటి అద్యక్షులుగా నుచు పోసయ్య,2.ఉపాధ్యక్షులుగా ముద్దంగుల రాజు,3.ప్రధాన కార్యదర్శిగా దొమ్మాటి నర్సింహ,4. కోశాధికారిగా నుచు రాములు,5.కమిటి సలహాదారులుగా దొమ్మాటి లక్ష్మయ్య,6.బుషిగంపాల ఉప్పలయ్య,7.పాశం మహేష్,8.కమిటి సబ్యులు గడసందుల వెంకటేష్,9.బుగ్గ రమేష్,10.పాలడుగు మల్లేష్,11.ముద్దంగుల స్వామి,12.కానూరు మధు,13.గుండ్ల కుమార్,14నుచ్చు మహేష్,15.నుచు రవి,16.నుచు అనిల్, నూతనంగా ఎన్నికైనా కమిటీ అధ్యక్షులు కార్యదర్శులకు సన్మానం కార్యక్రమంలో తధితరులు పల్గొన్నారు.



## గార్ల పెద్ద చెరువు కబ్జా ఎమ్మార్వో కి వినతి పత్రం

## అధికారుల ప్రోత్బలంతో కబ్జా కి గురైన గార్ల చెరువు పట్టించుకోని అధికారులు.



జనసముద్రం న్యూస్ జూన్ 11 మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలం పరిధిలో గార్ల పెద్ద చెరువు గత కొంత కాలంగా కబ్జాకు గురౌతున్న పట్టించుకోక పోవడంపై గార్ల గారిని మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణికలిసి మాట్లాడటం జరిగింది.గార్ల పెద్ద చెరువు కింద సుమారుగా 3000 వేల ఎకరాలకు భూమికి సాగునీరు అందిస్తుందని ఇలాంటి చెరువును కొందరు వ్యక్తులు కబ్జా చెస్తు చెరువును పుడుస్తున్నారని , అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పటం జరిగింది.చెరువు పూర్తీ స్థాయి విస్తీర్ణం సుమారుగా 600 ఎకారలు..,కాని నేడు చెరువు సుమారుగా 150 ఎకరాల వరకు కబ్జాకు గురికావటం జరిగిందిందని ...ఇలాగే నిర్లక్ష్యం చేస్తే చెరువు సగం కబ్జాకు గురై చెరువు చివరి పంట పోలలకు సాగు నీరు అందక పోలాలు ఎండి పోయేశ అవకాశం ఉన్నదని చెప్పటం జరిగింది.చెరువు కబ్జా దారులపై దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోలిగార్ల మండల ప్రధాన కార్యదర్శి దేవా గార్ల మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు ఆజ్మిర సుమలత పూనెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం పట్టబద్రుల ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,గూడూరు మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,రుద్రవెల్లి రామకృష్ణ,నాయకులు కోరిమీల్ల కృష్ణారెడ్డి,బండే ప్రవీణ్,ఎలుగల నరేందర్,నాశబోయిన సాయి తదితరులు.

# గీతా కార్మికుల పెండింగ్ ఎక్సగ్రేషియా వెంటనే విడుదల చేయాలి



జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ జూన్ 11:గత సంవత్సరం నుండి చెట్టు మీదుకెళ్లి పడి గాయాల పాలైన గీతా కార్మికులు చని పోయిన బాధిత కుటుంబాలు ప్రభుత్వ ఎక్సగ్రేషియా అందక ఎదిరి చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో చీకట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గత కేసీఆర్ ప్రభుత్వం గీతా కార్మికులను చిన్న చూపు చూసిందని అందుకే గీతా కార్మికులు గద్దె దింపి ఇంటికి సాగన%శీ%పారని అదే తప్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే గీతా కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని వీరస్వామిగౌడ్ అన్నారు.గీతా కార్మికుల ప్రమాదాలు అరికట్టడానికి సేఫ్టీ మోకులు అందియ్యటానికి బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో పరిశోధనలు చేయించి డెమో రూపొందించిట్రాయల్ కూడా చేయటం జరిగిందని త్వరగా నిధులు కేటాయించి రాష్టంలో గీతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని ఈ విషయంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి జాతి బిడ్డల ప్రేమ చూరగొనాలని వీరస్వామిగౌడ్ కోరారు.అలాగే ఒకప్పుడు ఆబ్కారీ శాఖ ద్వారా ప్రభుత్వానికి బారి ఆదాయం గీతా కార్మికుల పన్నులే అని ఇప్పుడు గీతా కార్మికుల పరిస్థి దిన దిన గండంగా మారిందని అందుకే ప్రభుత్వం మద్యం పాలసీ ద్వారా గ్రామాల గీతా కార్మిక సహకార సొసైటీలకే మద్యం దుకాణాలు అప్పగించి గీతా కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని అలాగే జనగామ జిల్లా కు త్వరగా సర్వాయిపాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటించాలని గీతా కార్మికుల పింఛన్ 2 వేల నుండి 4 వేలు చేయాలని గ్రామాల్లో కల్లు మండువల్లో తాటి వనంలో రేకుల షెడ్లు నిర్మించి ఇవ్వాలని గౌడ యువతకు స్వయం ఉపాధి కొరకు 10 లక్షల యూనిట్ తో ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ స్థానిక గౌడ సంఘము నాయకులు పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్ హుస్నాబాద్ గీతా కార్మిక సహకార సంఘము డైరెక్టర్ పచ్చిమట్ల రాంబాబు గౌడ్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ పచ్చిమట్ల సత్యం గౌడ్ ముంజ నారాయణ గౌడ్ ముంజ రమేష్ గౌడ్ ఆకుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కెక్కేర్ల సంపత్ గౌడ్ కొక్కిస మోగిలి గౌడ్ పుదరి ముత్తయ్య గౌడ్ చీకట్ల సునీల్ కుమార్ గౌడ్ బత్తిని శ్రీకా%శీ%త్ గౌడ్ పాల్గొన్నారు.

# గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట నేత కామ్రేడ్ రాధక్కకు విప్లవ జోహార్లు




జనసముద్రం న్యూస్ జూన్ 11 గోదావరిలో ఏ ప్రతిఘటన పోరాట నిర్మాత భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్రను పోషించిన కామ్రేడ్ రాదక్క అలియాస్ నిర్మలక్క క్యాన్సర్ బారిన పడి ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాదులో మరణించారని, ఆమెకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య రాధక్కకు నివాళులర్పిస్తూ భారత విప్లవోద్యమ చరిత్రలో ప్రతిఘటనా పోరాటానికి ఎంతో ప్రాధాన్యత వున్నదని,మంథని మహదేవ్ పూర్ నుండి శ్రీకాకుళం వరకు గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిఘటనా పోరాటంలో కామ్రేడ్ రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు.ఆదివాసీ,గిరిజనుల కోసం గోదావరి లోయలో అసమాన త్యాగాలతో సాగిన ఉద్యమానికి కామ్రేడ్ పుల్లారెడ్డి గారితో కలిసి నాయకత్వం వహించిన రాధక్క చివరి శ్వాసవరకు ప్రతిఘటనా పోరాట రాజకీయాలతోనే కొనసాగిందన్నారు.కామ్రేడ్ సీపీ మరణాంతరం ఆయన విలువైన రచనలను వాల్యూమ్ లుగా ముద్రించి రాధక్క విప్లవ శ్రేణులకు అందించిందన్నారు.ఆమె మరణం విప్లవోద్యమానికి తీరని లోటని,ఆమె నడిచిన ప్రతిఘటనా పోరాట బాటే భారత ప్రజల విముక్తి బాటని, ఆమార్గంలో పయనించటమే రాధక్కకు అర్పించే ఘన నివాళని ఐలయ్య అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,పార్టీ బయ్యారం మైదాన మండల కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, జెరిపోతుల బుచ్చయ్య, కోనూరి యుగేందర్,నిడికొండ మహేశ్,ఎనుగుల మురళీ ,బీరెడ్డి సంగయ్య,వీరబోయిన ఐలయ్య,రెడ్డి మల్ల విశ్వనాథం,ఊకె శేషు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాధక్క చిత్ర పటం ముందు పూలు వుంచి నివాళు లర్పించారు..



## ప్రభుత్వ పాఠశాల టీచర్స్ ఇంటింటి ప్రచారం

జానసముద్రం న్యూస్ జూన్ 11 చిన్నంబావి మండల పరిధి కొప్పునూర్ గ్రామం “బడి బాట కార్యక్రమం “లో భాగంగా ఈ రోజు కొప్పునూర్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ %+%. నరసింహ గారి ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ కంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువే విద్యార్థుల కోసం ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ యూనిఫామ్, ఫ్రీ పాఠ్య పుస్తకాలు, ఫ్రీ భోజనం అన్ని మౌళిక వసతులు కల్పిస్తూ విద్యార్థుల అభ్యుదయ నికి కృషి చేస్తూ... ట్రైని టీచర్స్ ఉన్నారు.... అని వివరించారు...ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్స్ డి. ప్రహల్లాద్, కే. శివ శంకర్, ఉపాధ్యాయులు చందర్, అంగన్వాడీ టీచర్ ఖాజా భాను, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పొట్ట శరత్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీబీనగర్ రేవంత్ సైన్యం మండల అధ్యక్షులు పొట్ట శరత్.



## కొత్తపల్లి లో కోతుల దాడులు

జనసముద్రం న్యూస్ జూన్11- చౌడాపూర్ అడవుల్లో ఉండాల్సిన కోతులు సోమవారం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాహిత్య పై దాడి చేశాయి.ఇరుగుపొరుగువారు కోతులను బెదిరించి గాయపడ్డ సాహిత్యాను నవాబ్ పేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.కోతులు దాడి చేయడం తో గ్రామంలోని ప్రజలను భయభ్రాంతులకు గురైయ్యారు.అధికారులువెంటనే స్పందన వానరాలను ఊరికి దూరంగా తరలించాలని ఆందోళన వ్యక్తం చేశారు .



## డయాలసిస్ పేషెంట్ కి ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన పింగల్ అన్న సేవాదల్ సబ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురానికి చెందిన కావాలి నరసింహ కుమారుడు కావలి ప్రవీణ్ కి అనారోగ్య కారణాలతో కిడ్నీలు ఫెయిల్ అవడం జరిగింది.రోజు విడిచి రోజు డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి,రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం రోజు విడిచి రోజు డయాలసిస్ చెపించి,అందుకు సరిపడా మందులను కొనలేని దీనావస్థలో ఉన్న విషయం పింగల్ అన్న సేవాదల్ ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి దృష్టికి రాగా,వారు పింగల్ అన్న సేవాదల్ సభ్యులందరికి పరిస్థిని వివరించి,మంగళవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి,అతనికి,అతని తల్లితండ్రులకు ధైర్యం చెప్పి,వైద్య ఖర్చుల నిమిత్తము రూ. 20,000/-(ఇరవై వేల రూపాయలను) ఇవ్వడం జరిగింది.పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ.మోయిన్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఇవిధంగా కిడ్నీలు ఫెయిల్ అయి,డయాలసిస్ దశకు చేరుకోవడం అత్యంత బాధాకరం ఐన విషయం అని,దాతలు ముందుకు వచ్చి అతనికి ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్,సబ్యులు తంగళ్ళపల్లి రవి,కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## అటవీ శాఖ ఆంక్షలు ఎత్తి వేయాలనీ సామాజిక వేత్త భూమాచారి వినూత్న నిరసన

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 11 కవ్వాల్ అభయారణ్యం లో ఆట విశాఖ అధికారులు రాత్రివేళ వాహనాల రాకపోకలు నిలిపివేయడంతో చిరు వ్యాపారస్తులకు కాయగూరల వ్యాపారస్తులకు చాలా ఇబ్బంది అవుతుందని గత సంవత్సరం నుండి ఒక్కడి గానే పోరాడుతున్న సమాజీక వేత్త శ్రీరాముల భూమా చారి ప్రభుత్వం గానే అధికారులు గానీ స్పందించకపోవడంతో మంగళవారం రోజున వినూత్న నీరసంగా తెలిపారు మెడలో రాత్రి పూటవాహనాల రాకపోకలు ఆపడం నిలిపివేయాలని బ్యానర్ మెడలో వేసుకుని వినూత్న నిరసన తెలిపారు గతంలో కూడా 132కె విద్యుత్ జన్నారం మండలంలో స్థాపించాలని 45 రోజులు నిరాహార దీక్ష చేశారు ఎన్ని నిరసనలు చేసిన ఎన్ని ధర్నాలు చేసిన ప్రభుత్వంగాని అధికారులు గాని స్పందించకపోవడంతో రాబోయే రోజుల్లో నిరాహార దీక్ష చేస్తానని ప్రభుత్వాని హెచ్చరించారు ఇప్పటికైనా స్పందించి ఆట విశాఖ ఆంక్షలు ఎత్తివేయాలని వారు కోరారు రాత్రి వేళల జన్నారం మండలం లోకి వచ్చే వాహనాలను నిలిపి వేయకుండా చూడాలని ఆట విశాఖ అధికారులకు తెలియ పరిచేలా ప్రభుత్వం స్పందించాలని కోరారు

# ఆధారల్లేకుండా సీఎం మంత్రిపై నిందలు వేస్తే తోలు తీస్తాం

**-నీ సవాల్ కు నేను చాలు..!**

**-కౌశిక్ రెడ్డిని చూసి ఎమ్మెల్యే పదవి సిగ్గుపడుతుంది**

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్**



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 11: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై ఆధారాలు లేకుండా నిందలు వేస్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తోలు తీస్తామని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వోడితల ప్రణవ్ హెచ్చరించారు. మంగళవారం హుజురాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరాధార ఆరోపణలు మంత్రి పోన్నం ప్రభాకర్ పై చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫ్లై యాష్ స్కామ్ గురించి సవాల్ విసిరారని, మంత్రి పొన్నం వరకు అవసరం లేదని తాను సవాల్ ను స్వీకరిస్తున్నానని చెప్పారు. చర్చకు ఎక్కడికైనా రెడీ అని అవసరమైతే లారీ అసోసియేషన్ సభ్యులను కూడా చర్చకు ఆహ్వానిస్తామన్నారు. స్కాం ఎక్కడ జరిగిందో చెప్పాలని నిరాధార ఆరోపణలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. నిజంగా ఫ్లై యాష్ కు సంబంధించిన స్కాం ఉంటే ఆధారాలతో నిరూపించాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి ఎన్ని అక్రమాలు చేశారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అసలు ఫ్లై యాష్ కి మంత్రికి సంబంధమేముంటుందని ఆయన ప్రశ్నించారు?. ఫ్లై యాష్ రాష్ట్రానికి సంబంధం ఉండదని, అది వేస్ట్ మెటీరియల్ గా దానిని బయటకు విక్రయిస్తారని అన్నారు. అసలు ఫ్లై యాష్ ట్రాన్స్పోర్ట్ కు వే బిల్ ఉండదని కనీస జ్ఞానం కూడా ఎమ్మెల్యేకు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో ఉనికి కోల్పోతున్నాడనే భయంతో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో ఇప్పటికే లారీ అసోసియేషన్ సభ్యులు వీడియో కూడా విడుదల చేశారని, తమని ఎమ్మెల్యే ఇబ్బందులకు గురి చేయద్దు అని ఆ వీడియోలో పేర్కొన్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆ పదవి కంటే ఎంవీఐ, ఆర్టిఏ అధికారిగా సరిపోతారని, రోజు వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేసుకుంటూ ఉంటే బాగుంటుందన్నారు. ఒక ట్రాన్స్పోర్ట్ లారీ మెటీరియల్ తో కలిపి కూడా 70 టన్నులు ఉండదని ఇంత చిన్న విషయం కూడా తెలియకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే గతంలో కూడా ఎంతోమంది అధికారులను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకోవాలని చూస్తున్నారని ఇకపై అతనికి బ్లాక్మెయిల్ స్టార్ గా నామకరణం చేస్తున్నామన్నారు. కౌశిక్ రెడ్డి ఐరన్ లెగ్ గాని వైఎస్ఆర్సిపిలో ఉంటే తెలంగాణలో పార్టీ మనుగడ లేకుండా పోయిందని, కాంగ్రెస్ లో ఉన్నంతకాలం పార్టీ అధికారంలోకి రాలేదని బిఆర్ఎస్ కి చేరగానే బిఆర్ఎస్ అధికారం కోల్పోయిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్, కేటీఆర్ లు కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తులను పక్కకు పెట్టుకుంటే వారి గౌరవం కూడా తగ్గుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు , పొనుగంటి మల్లయ్య, కాజీపేట శ్రీనివాస్, మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, అమర్, కొలిపాక శంకర్, సొల్లు బాబు, బండారి సదానందం, పుష్పలత, లంకదాసరి లావణ్య, చందమల్ల బాబు, సమ్మెట సంపత్, మంద బిక్షపతి, లావణ్య, మేకల తిరుపతి, మేకల తిరుపతి, సమ్మెట సంపత్, దుబాసి బాబు, కరీమా, లక్ష్మీ, మల్లీశ్వరి, రాధ తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు సోమ శివకుమార్ పెదనాన్న మల్లన్న పండుగలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,బీబీనగర్ ఎంపిటిసి-2 గోలి నరేందర్ రెడ్డి,ఎంపిటిసి-3 టంటం భార్గవ్,మాజీ జెడ్పిటిసి సందిగారి బసవయ్య,బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,నాయకులు సోమ గోపాల్,సోమ ముత్యాలు,బెండే ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి రాలేదని ఈటెల నారాజ్

### హుజురాబాద్ కు దూరంగా ఈటెల రాజేందర్.



జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్ ప్రతినిధి: 11జూన్హుజురాబాదు నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి ఈటల రాజేందర్ మరింత దూరం అయ్యే పరిస్థితి నెలకొందని హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలోని ప్రజలు, యువత, మహిళా సంఘాలు, నాయకులు చర్చించుకుంటున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు దఫాలుగా మంత్రి పదవి అనుభవించి కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచిన వ్యక్తిగా కూడా ఈటెల రాజేందర్ పేరుపొందారు.హుజురాబాద్ నియోజకవర్గానికి ఏ మాత్రం కూడా అభివృద్ధి చేపట్టలేదని వాపోతున్నారు.ఈటెల రాజేందర్ రెండు దఫాలుగా మంత్రి పదవి తో కోట్ల ఆస్తులను సంపాదించుకున్నారు కానీ నిజమైన ఆప్తులను సంపాదించుకోలేక పోయారు. గతంలో జరిగిన హుజురాబాద్ బై ఎన్నికలలో ఈటెల రాజేందర్ గెలుపొందారు.మరో దఫా అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి బీఫారంతో హుజురాబాద్ నియోజకవర్గం నుండి నామినేషన్ వేసి ఓటమిని చవిచూశారు.ఇటీవలనే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బిజెపి పార్టీ ఇచ్చిన బిఫాం తో గెలుపొందినప్పటికినీ బిజెపి అధిష్టానం కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవి ఇవ్వకపోవడంతో ఈటెల రాజేందర్ నారాజ్ కు గురైనట్లు సమాచారం.మంత్రి పదవి కోసం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనైనట్లు తెలిసింది.దీంతో రంగంలోకి దిగిన అమిత్ షా ఈటల రాజేందర్ ను పిలిచి భుజగించే ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అమిత్ షా ముందు ఈటెల రాజేందర్ ఒకింత ఆవేదన చెందినట్లు సమాచారం.అటు కెసిఆర్.. ఇటు రేవంత్ రెడ్డి లను ఒంటరిగా ఎదుర్కొని విజయం సాధించిన తనకు బిజేపి పార్టీలో ప్రాధాన్యత లేకుండా పోయిందని అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది.బిజెపి పార్టీలో ఓ వర్గం ఈటెల రాజేందర్ పై తీవ్ర వ్యతిరేకంగా ఉన్న విషయం విధితమే. బిజెపి పార్టీలో మొదటి నుండి ఉన్నవారికి, అందుబాటులో ఉండే వారికే తెలంగాణలో బిజెపి పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్లు సీనియర్ నేతలు, పార్టీ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది.




## ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయండి


జనసముద్రం న్యూస్ జూన్ 11 నరేంద్ర మోడీ ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూ భావజాలాన్ని ఆచరణలో పెట్టి అధికారంలోకి వచ్చిందని 44 చట్టాలను అమలుపరచడంలో విఫలమైందని తెలంగాణ రాష్ట్ర టైల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ అన్నారు మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట ఇల్లందు పట్టణంలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కొత్తపేటలోని టైల్స్ ఫ్యాక్టరీలో పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ మాట్లాడుతూకేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం గతంలో చేసిన కార్మికుల వ్యతిరేక చట్టాలను, రైతాంగానికి వ్యతిరేకంగా చేసిన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు, నితిష్ కుమార్ లు మోడీ నాడు చేసిన ప్రజా వ్యతిరేకంగా చేసిన వివిధ చట్టాలను జన బహుళ్యానికి ఉపయోగపడే మెరుగైన చర్యలు గైకొనుటకు కృషి చేస్తారని కోరుకుంటున్నారని వీరు కూడా మోడీ దారిలోనే కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బానోత్ రామ్ సింగ్ శ్రీరాములు సాంబ ఆదినారాయణ కోటేషు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట నేత కామ్రేడ్ రాధక్కకు విప్లవ జోహార్లు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి దొంతు పురుషోత్తం జన సముద్రం న్యూస్ జూన్ 11 గోదావరిలో ఏ ప్రతిఘటన పోరాట నిర్మాత భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్రను పోషించిన కామ్రేడ్ రాదక్క అలియాస్ నిర్మలక్క క్యాన్సర్ బారిన పడి ఈరోజు ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాదులో మరణించారని, ఆమెకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఈరోజు రాధక్కకు నివాళులర్పిస్తూ బయ్యారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ భారత విప్లవోద్యమ చరిత్రలో ప్రతిఘటనా పోరాటానికి ఎంతో ప్రాధాన్యత వున్నదని,మంథని మహదేవ్ పూర్ నుండి శ్రీకాకుళం వరకు గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిఘటనా పోరాటంలో కామ్రేడ్ రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు.ఆదివాసీ,గిరిజనుల కోసం గోదావరి లోయలో అసమాన త్యాగాలతో సాగిన ఉద్యమానికి కామ్రేడ్ పుల్లారెడ్డి తో కలిసి నాయకత్వం వహించిన రాధక్క చివరి శ్వాసవరకు ప్రతిఘటనా పోరాట రాజకీయాలతోనే కొనసాగిందన్నారు.కామ్రేడ్ సీపీ మరణాంతరం ఆయన విలువైన రచనలను వాల్యూమ్ లుగా ముద్రించి రాధక్క విప్లవ శ్రేణులకు అందించిందన్నారు.ఆమె మరణం విప్లవోద్యమానికి తీరని లోటని,ఆమె నడిచిన ప్రతిఘటనా పోరాట బాటే భారత ప్రజల విముక్తి బాటని, ఆమార్గంలో పయనించటమే రాధక్కకు అర్పించే ఘన నివాళని ఐలయ్య అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,పార్టీ బయ్యారం మైదాన మండల కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, జెరిపోతుల బుచ్చయ్య, కోనూరి యుగేందర్,నిడికొండ మహేశ్,ఎనుగుల మురళీ ,బీరెడ్డి సంగయ్య,వీరబోయిన ఐలయ్య,రెడ్డి మల్ల విశ్వనాథం,ఊకె శేషు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాధక్క చిత్ర పటం ముందు పూలు వుంచి నివాళులర్పించారు.. విప్లవాభినందనలతోమాధంశెట్టి నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మైదాన మండల కార్యదర్శి




## జనసముద్రం పత్రిక కథనానికి

## స్పందించిన టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంపు నిర్వాహకులు

### ప్రథమ చికిత్స కిట్టు , కస్టమర్ రైట్ బోర్డ్ , సలహాలు , సూచనల కొరకు ఇండియన్ ఆయిల్ కంపెనీ ఎల్టిడి వివరాల ఏర్పాటు

జనసముద్రం : జూన్ 11 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ ముందు గల టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంపులో ఉచిత సేవల నిర్లక్ష్యం పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్ బంకుల పై అధికారులు పర్యవేక్షణ ఎక్కడ ? అని తేదీ: 2 జూన్ 2024 జనసముద్రం దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి స్పందించిన టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంపు నిర్వాహకులు వెంటనే ప్రథమ చికిత్స కిట్టు అందుబాటులో ఉంచారు. కస్టమర్ రైట్స్ బోర్డు , సలహాలు సూచనలు కొరకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎల్టిడి కార్యాలయం చిరునామా అధికారి పేరు సెల్ నెంబర్ , టోల్ ఫ్రీ నెంబర్ వివరాలను వాహనదారులకు తెలిసేలా కార్యాలయం ముందు అందుబాటులో ఉంచారు.



## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,వాణి వీరు నాయక్,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, సంధిగారి బసవయ్య,గడ్డం బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,బెండ ప్రవీణ్,కోరిమీల్ల కృష్ణారెడ్డి,రాళ్ల బండి మహేష్ మరియు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ముమ్మరంగా మిషన్ భగీరథ సర్వే

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మధిర మండల పరిధిలోన మాటూరుపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఐలూరి నరేందర్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించి గ్రామాలలోని ప్రతి ఒక ఇంటికి వెళ్లి తాగునీరు అందుతుందా లేదా అని ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటింటికి వెళ్లి నల్లా కనెక్షన్లు చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు గ్రామ పంచాయతీ సెక్రటరీ మొబైల్ యాప్ లో నమోదు చేపిస్తున్నట్లు తెలిపారు.. గతంలో కూడా మిషన్ భగీరథ నీరు గ్రామంలో ఇంటింటికీ అందించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీలు పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ అధికారుల అవినీతి అక్రమాలపై గిరిజన ఐక్య సంఘాలతో ఆందోళన ధర్నా

## లంచాలకు ఆశపడి కోర్టు కేసులలో ఉన్న భూములకు పర్మిషన్లు ఇస్తున్న మున్సిపాలిటీ అధికారులు


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 11 భూ కబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు వివాదాస్పద భూములకు ఇచ్చిన పర్మిషన్ లను వెంటనే రద్దు చేయాలి గిరిజన భూములకు రక్షణ కల్పించాలి జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలిభూక్య శ్రీను కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి లేనియెడల అన్ని కుల సంఘాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం గిరిజన ఐక్య సంఘాల డిమాండ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూనమాలవేసి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ అధికారుల అవినీతి అక్రమాలపై భూక్య శ్రీను కుటుంబ సభ్యులతో పాటు గిరిజన ఐక్య సంఘాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు భూ బాధితులు మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం శనగపురం గ్రామ వీరారం తండా కు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఆస్తులు రెవెన్యూ సర్వే నెంబర్లు 275 278 279 లలో వారికి ఉండబడిన మొత్తం ఆస్తి భూమి దాదాపు 90 ఎకరాలు 1973- 74 వ సంవత్సరంలో 38/%జు% టెన్నెన్స యాక్ట్ ద్వారా సంక్రమించిన భూములలో సుమారు 50 ఎకరాల భూమిని భూక్య శ్రీను తాతలు మరియు వారి కుటుంబ సభ్యులు అమ్ముకోగా మిగిలిన 40 ఎకరాల భూములను కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకుని రెవెన్యూ, సబ్ రిజిస్టార్, మున్సిపాలిటీ అధికారులను ప్రలోభాలకు గురి చేస్తూ వారిని తప్పుదోవ పట్టిస్తూ మిగిలిన భూములను కబ్జా చేసుకున్నారు ఈ భూముల విషయంలో 2012 వ సంవత్సరం నుండి కోర్టుల చుట్టూ తిరుగుతూ హైకోర్టు మరియు లోయర్ కోర్టు లతోపాటు రాష్ట్ర మరియు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చుట్టూ తిరుగుతూ ఉన్నా కూడా గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ కబ్జాదారులు రెచ్చిపోయి పైన తెలుపబడిన సర్వే నెంబర్లలో ఉన్న భూములు కోర్టు లలో కేసులు పెండింగ్లో ఉన్న కూడా మున్సిపాలిటీ అధికారులు లంచాలకు బానిసై తమ హోదాను మరిచిపోయి నియమా నిబంధనలకు విరుద్ధంగా గృహ నిర్మాణ అనుమతులు జారీ చేశారు ఇదే సర్వే నెంబర్లు గల భూములలో బాధితుడు భూక్య శ్రీను గృహ నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే వాటిని



మున్సిపాలిటీ అధికారులు ఈ భూములు కోర్టులలో కేసులు పెండింగ్లో ఉన్నాయని చెప్పుతూ పరిమిషన్లను రద్దు చేయడం జరిగింది మరి భూ కబ్జాదారులకు ఒక న్యాయం గిరిజన రైతులకు ఒక న్యాయమా అని గిరిజన ఐక్య సంఘాల నాయకులు ప్రశ్నించారు. మున్సిపాలిటీ అధికారులకు డబ్బులు ముడుపుల రూపంలో అందుతనే పనులు జరుగుతున్నాయి కానీ ముడుపులు అందకపోతే పనులు వివిధ కారణాలు చెప్పి రద్దు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో బాధితుడు భూక్య శ్రీను కలెక్టర్ కార్యాలయం చుట్టూ, మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేకపోయింది. ఇకనైనా స్థానిక కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై స్పందించి పైన తెలుపబడిన సర్వే నెంబర్లలో సమగ్ర విచారణ జరిపించి బాధితులు భూక్య శీను కుటుంబ సభ్యులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు కోర్టు కేసులలో పెండింగ్లో ఉన్న భూమి సర్వే నెంబర్లలో ఇచ్చిన గృహ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో అన్ని కుల సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ హనుమాన్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ గోరు సేన జిల్లా కార్యదర్శి బోడ హరిలాల్ భూక్య శ్రీను భీమ లాల్ సింగ్ భావ సింగ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యమ కారుడి "ఉసురు"పోసుకుంటున్న మహబూబాబాద్ మున్సిపల్ అధికారులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 11 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు నమస్కారములు. విషయము:-ఒక తెలంగాణ ఉద్యమకారుడి స్థలం ఆక్రమించి మున్సిపాలిటీ అనుమతి లేకుండాఇంటిని నిర్మిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి సహకరిస్తున్న మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ అక్రమాలు, అవినీతి గురించి.ఆర్యా!నా మనవి ఏమనగా! మహబూబాబాద్ పట్టణానికి చెందిన నేను ఎం.డి. అహ్మద్ ఖాన్. తండ్రి:-యూసఫ్ అలీ ఖాన్. "తెలంగాణ మలిదశ ఉద్యమంలోసర్వం కోల్పోయిన"తెలంగాణ ఉద్యమకారుడి ని.మహబూబాద్ పట్టణంలోని గుము దూరు ఏరియాలో నర్సంపేట రోడ్డులో నాకు వంశపారంపర్యంగా వచ్చిన అసైన్డ్ స్థలం కలదు. దాని సర్వే నెంబరు 287. మహబూబాబాద్ లోని ఈ 287 సర్వే నెంబర్ లలో రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మెరకుఎలాంటినిర్మాణానికి అనుమతులు ఇవ్వకూడదని మున్సిపాలిటీ కి ఆదేశాలు ఉన్నాయి. ఈ సర్వే నెంబర్ భూములలో గతంలో మూడు నాలుగు సార్లు నిర్మించిన నిర్మాణాలకు ప్రభుత్వ అధికారులు జెసిబిలద్వారా కూల్చడం కూడాజరిగినది.అయితే ఇప్పుడు మా 287సర్వే నెంబర్ భూమిలో దాదాపు 3 నెలలుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక వ్యక్తి మున్సిపాలిలో ఇంటి నిర్మాణానికి ఎలాంటి అనుమతి లేకుండా, అదికూడా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతూ ఉంటే,నేను మూడు నెలలుగా మున్సిపాలిటీ కమిషనర్ కి పలుమార్లు ఫిర్యాదు చేసినా, కమిషనర్ కానీ, టి.పి.ఎస్.కానీ, ఆ నిర్మాణాన్ని ఆపక, పైగా ఆ నిర్మాణానికి పరోక్షంగా, అతనికి సహకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కమిషనర్ మహబూబాద్ మున్సిపాలిటీకి కమిషనర్ గా రావడం ఇది "నాలుగో సారి". ఈ కమిషనర్ పై గతంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. గత ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు ఈయనను "అన్ని రకాలుగా రక్షణ" కల్పించుకుంటూ వచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, ప్రభుత్వ పనితీరు కూడా మారింది. అధికారులు కూడా చాలా చోట్ల బాధ్యతగా తమపనులు చేస్తున్నారు.కానీ, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ మాత్రం ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా తనకిఇష్టంవచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు.ఈ అక్రమ నిర్ణయంపై నేను 21-03-2024నాడు కమిషనర్ కి ఫిర్యాదు చేశాను. నెల రోజుల దాకా స్పందించలేదు. ఆ తర్వాత 25-04-2024నాడు, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదుచేశాను. అదే రోజు మరోసారి మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదుచేశాను. అయినా ఆ నిర్మాణాన్ని ఆపే ప్రయత్నం కానీ, కూల్చివేత ప్రయత్నం కానీ చేయలేదు. పైగా ఇంటి నిర్మాణానికి అన్ని విధాలుగా అతనికి సహకరిస్తున్నారు. మున్సిపల్ అధికారుల తీరు పై మరోసారి, తేదీ:-16-05-2024నాడు



PRAJAVANI @ PRAJA BHAVAN

Application for Existing Scheme | Grievance

Department: MAUD | HOD: CDMA

Citizen Name: Md. Ahmed Khan

Citizen District: Mahabubabad



కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ గారు ఆ నిర్మాణం పై విచారణ జరిపించి, చర్యలు తీసుకోమని కమిషనర్ కి ఆదేశించినా,ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.వారం రోజుల క్రితం "కంటి తుడుపు' చర్యగా, నిర్మాణం నిలిపివేయాలనిఆ ఇంటికి నోటీసులు అంటించడం జరిగింది. మళ్లీ యధావిధిగా నిర్మాణం కొనసాగుతుంది. మళ్ళీఫిర్యాదు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదు."ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారుల ది". అలాంటిది మహబూబాబాద్ లో ప్రతిరోజు "పదుల సంఖ్య"లో నిర్మాణాలు జరుగుతుంటే, మున్సిపల్ శాఖ లంచాలకు మరిగి "చెరువు శిఖం భూములు, ప్రభుత్వ భూముల్లో "అక్రమ నిర్మాణాలను అనుమతులు లేకుండా నిర్మించుకొనుటకు పరోక్షంగా సహకరిస్తుంది. దీని ద్వారా మున్సిపల్ శాఖకు అనుమతుల రూపంలో రావాల్సిన రాబడి కూడా పోతుంది.ఎవరైనా ఫిర్యాదు చేసినా, ఆ ఫిర్యాదును పట్టించుకోక, వారిని మున్సిపల్ శాఖ అధికారులు బెదిరిస్తున్నారు.చెరువు శిఖం, ప్రభుత్వ భూములు అక్రమణకు మున్సిపల్ శాఖ పరోక్షంగా కారణమవుతుంది.నేనొక తెలంగాణ ఉద్యమకారుడిని, గత "ప్రభుత్వ చర్యల"వల్ల, తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ఈ ప్రభుత్వం లోనైనా మాకు న్యాయం జరుగుతుంది అనుకుంటే ప్రభుత్వ అధికారుల అవినీతివల్ల, ఇప్పుడు కూడా నష్టపోతున్నాము. మహబూబాబాద్ కమిషనర్ పై విచారణకు పై అధికారులను ఆదేశించాలని,"చెరువు శిఖం, ప్రభుత్వ భూములలో" జరుగుతున్న నిర్మాణాలపై, కమీషనర్ ను బాధ్యుడిని చేస్తూ, కమిషనర్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, మున్సిపల్ అధికారులపై కఠిన చర్య తీసుకోవాలని ప్రభుత్వ,చెరువు శిఖం భూములు రక్షించాలని కోరుతూ, అలాగే నా భూమిలో జరుగుతున్న నిర్మాణాన్ని ఆపి,ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేతకు అధికారులను ఆదేశించి, నాకు న్యాయం చేయాలని దయామయులైన తమరికి నా యొక్క ప్రార్ధన.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 11 తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్అంబేద్కర్ యువజన సంఘం అమనగల్ కార్యకర్తల సమావేశము స్థానిక అంబేద్కర్ భవన్లో యువజన సంఘ కోశాధికారి ఆర్ .ప్రవీణ్ అధ్యక్షతన సంఘ కార్యకర్తల సమావేశము జరిగినది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్ హాజరై మాట్లాడుతూ గ్రామాలలోనున్న యువజన సంఘం బాధ్యులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కంకణబద్ధులై వారి అభివృద్ధికి కృషి చేయాలని అది మీ కర్తవ్యమని తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ, పార్లమెంటు ఎన్నికలకు ముందుకు వచ్చిన పార్టీలు ఏ పార్టీ కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలందరికీ ఉచిత విద్య అందిస్తామని తెలియజేయలేదు. ఇది పాలకవర్గ పార్టీలు పేదలపై చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిన ఈ దేశంలో పేదరికం పోలేదని పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడానికి బదులు ఆ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తు ఉన్నాయని అన్నారు. ఈ దేశంలో నున్న ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పనిచేసే మేధావులు కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నప్పటికీ, దానిని పక్కనపెట్టి కులం పేరిట, మతాల పేరిట పాఠశాల, కళాశాలలను ఏర్పాటు చేసి జాతీయ సమైక్యత విలువలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. ఇవాళ కేంద్ర విద్యా రంగ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు వైస్ ఛాన్సలర్స్ మరియు అధ్యాపకు లేక ఆయా విశ్వవిద్యాలయాలలో చదివే పిల్లలు విద్యలో ప్రతిభ కనపరచలేకపోతున్నారని, ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి అట్టి పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను



ఉన్నతీకరించకుండా ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు మరియు విదేశీ విశ్వవిద్యాలయాలకు ప్రాధాన్యతనివ్వడం అట్టడుగు వర్గాల ప్రజలను విద్యకు దూరం చేయడమేనని అన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరికీ విద్యను అందించేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ప్రజలు ఇకనైనా మేల్కొని వాస్తవ విషయాలు తెలుసుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పదంలో నడిపించడం కోసం ఆయా విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులతో గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులతో చేతులు కలిపి ప్రభుత్వ విద్యా రంగ సంస్థలకు జీవం పోయాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వంశీ గంగరాజు వరుణ్ 50 మంది సభ్యులు పాల్గొన్నారు.


# జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశము జరిగినది.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ సభ్యులు



మందుల సామెల్,జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే,అడిషనల్ కలెక్టర్ (యల్.బి) గంగాధర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్,జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి ,జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్,జెడ్పిటిసిలు,ఎంపీపీలు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## MLC తీన్మార్ మల్లన్న ను మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ ఈ రోజు హైదరాబాద్ లో నూతనంగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న గారిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ గారు



## ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించాలి: మంత్రి జూపల్లి

జనసముద్రం జూన్ 11 ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపంగండ్ల, చిన్నంబావీ, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అయిల్ పామ్ సాగుతో ఎక్కువ లాభాలు

## వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్పై దృష్టి సారించాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి జూన్ 11 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఆయన నివాసంలో పతాంజలి కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. పంట కాపునకు వచ్చిన తరువాత ఏడాదిలో ఎకరానికి లక్ష వరకు లాభం రానుందని చెప్పారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని పతంజలి కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. 193 రూపాయలు ఉన్న మొక్కకు ?20 చొప్పున తీసుకొని 173 రూపాలు సబ్సిడీ ఇస్తుందన్నారు. డ్రిప్ సిస్టానికి ఎస్సీ ఎస్టీ వారికి 100% సబ్సిడీ ఇవ్వగా జీఎస్టీ మాత్రమే చెల్లించాలని తెలిపారు. బిసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 10% నగదుతో పాటు జిఎస్టి చెల్లించాలని, ఓసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 20% నగదు తో పాటు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు.ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఈ సమావేశంలో..... పతాంజలి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రమేష్, కర్ణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు శ్రీకాంత్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-కేంద్రమంత్రిగా బండి సంజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సంకూరి శ్రీకాంత్.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

జనసముద్రం న్యూస్ చౌడాపూర్ జూన్ 11 :చౌడాపూర్ మండల పరిధిలో మందిపాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010 – 2011 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరు ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణమంతా సందడిగా నెలకొంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ ఇకనుంచి అందరూ కలిసి ఉండాలని, జీవితం లో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఒక్కరికొకరు సహకరించుకుంటూ జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తల్లిదండ్రులను వదలకూడదని,సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని తెలిపారు.అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి తదుపరి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం వారు చదువుకున్న జడ్పీహెచ్ఎస్ మందిపాల్ పాఠశాలలో వారి బ్యాచ్ కి గుర్తింపుగా స్వీట్ మెమోరీస్ గా సెల్ఫీలు ఫోటోలు.



## మిషన్ భగీరథ హౌస్ హోల్డ్ సర్వే

నల్లగొండ తిప్పర్తి(జూన్ 11)జనసముద్రం న్యూస్:- తిప్పర్తి మండలం కేంద్రంలోని సర్వారం గ్రామంలో పరిశుభ్ర త్రాగు నీరు కల్పించాలి అని మిషన్ భగీరథ హౌస్ హోల్డ్ సర్వే గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ టాప్స్ ఉండాలి అని ,లేని యెడల కొత్త కనెక్షన్ తీసుకోవాలని తెలియజేసారు.




## నేడే "టెట్" ఫలితాలు. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 జూన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 20 నుండి జూన్ 2 వరకు "టెట్" పరీక్షలు జరిగాయి."టెట్" (టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్)పరీక్ష ఫలితాలు నేడు (జూన్ 12న) వెల్లడి కానున్నాయి.'టెట్" పరీక్షలకు 2,86,381 దరఖాస్తులు రాగా, రెండు లక్షల 2,36,487 మంది పరీక్షలకు హాజరయ్యారు.ఈనెల 3న ప్రాథమిక "కీ" విడుదల చేసిన విషయం విధితమే.అభ్యంతరాల అనంతరం నేడు (ఈనెల 12న) ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు సన్నాలు చేస్తున్నారు.ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణత ఆధారంగానే డీఎస్సీ పోస్టుల నియామకానికి దరఖాస్తులు చేసుకునే వేసలు బాటును ప్రభుత్వం కల్పించింది.సుమారుగా 11 వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది.ఈ దిశగా ప్రభుత్వం "నోటిఫికేషన్" కూడా వెలువడించింది.ఉపాధ్యాయ "పదోన్నతులు" పొందడానికి "టెట్" తప్పనిసరి అని "హైకోర్టు" పేర్కొనడంతో చాలామంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా దరఖాస్తు చేసుకొని "టెట్" పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలు ఏమేరకు వస్తాయోనని అభ్యర్థులు వేచి చూస్తున్నారు.



## భువనగిరి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష జరిపిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో వివిధ వార్డులలో అధికారులతో పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్ష జరిపిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,పొత్నక్ ప్రమోద్ కుమార్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,భువనగిరి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్తి చిస్తి,నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ మరియు స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రోబో టీచర్లు ఆగమనం భారత్ తయారీ రోబోలతో బోధన





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 జూన్ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు రోబో టీచర్లు అందుబాటులోకి రానున్నారు.హైదరాబాదులోని నెక్స్ట్ జెన్ స్కూల్స్ లో ప్రవేశపెట్టారు.కే.పి.హెచ్.బీ, ప్రగతి నగర్ లోని పాఠశాలల్లో వీటి సేవలు అందుబాటులో ఉంటాయని స్కూల్స్ వ్యవస్థాపకుడు కంకణాల రఘు తెలిపారు.ఇవి పూర్తిగా భారతదేశంలోనే తయారైనవి.ఈ రోబోలు కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఆధారంగా పనిచేస్తాయని తెలిపారు.రెండు రోబో టీచర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు.కేరళలోని కొచ్చి కి చెందిన మేకర్స్ ల్యాబ్ స్టార్టప్ కంపెనీ వీటిని తయారు చేసిందన్నారు.సాంకేతికతను చిన్నారులకు చేరువ చేసే ఉద్దేశంతో రోబో టీచర్స్ ను ప్రవేశపెట్టామన్నారు.చాట్ జిపిటి, అలెక్సా తో పోలిస్తే ఇవి అత్యుత్తమ సేవలను అందిస్తాయని తెలిపారు.విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి సందేహాలున్న చకచకా జవాబు ఇస్తుందన్నారు.జనరల్ నాలెడ్జి, సబ్జెక్టుల్లో ఏ సందేహమైన ఇంగ్లీష్, హిందీ, ఫ్రెంచ్ భాషల్లో విపులంగా వివరిస్తుంది. త్వరలోనే



తెలుగుతోపాటు మరో 20 ప్రాంతీయ భాషలను కూడా బోధించేలా సాఫ్ట్ వేర్ అప్ డేట్ చేస్తున్నట్లు మేకర్స్ ల్యాబ్ స్టార్టప్ ప్రతినిధి హరిసాగర్ తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ ను కూడా రోబో తీసుకునేలా చూస్తామని ప్రధానోపాధ్యాయురాలు సురేఖ తెలిపారు.తద్వారా మెరుగైన విద్య అందించే అవకాశం ఉంటుందని, తల్లిదండ్రుల సూచనలు, సలహాలు, గౌరవించినట్లు కూడా ఉంటుందని పేర్కొన్నారు.కాగా కార్యక్రమంలో విద్యార్థులు రోబో టీచర్లకు ప్రశ్నలు వేశారు. సందేహాలను అవి నివృత్తి చేస్తున్న తీరును చూసి ఉబ్బితబ్బయ్యారు.

## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ ఫయాజ్



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :11 దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సయ్యద్ ఫయాజ్ ప్రభుత్వఅధిష్టానాన్ని కోరారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దేవరకొండ నియోజకవర్గలో ప్రతి గడప గడపకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళు న్నారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కుందూరు రఘువీరారెడ్డికి 60 వేల మెజార్టీ దేవరకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో అందించడం జరిగింది అన్నారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు నిర్వహిస్తూ దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన వ్యక్తుల్లో బాలు నాయక్ ఒకరన్నారు.ఓ పక్క నియోజకవర్గంలో గిరిజన ప్రజల కోసం, లంబాడి హక్కుల కోసం ముందుండి పోరాడి ప్రభుత్వాల దృష్టికి బాలు నాయక్ తీసుకువెళ్లారన్నారు. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం సాగు త్రాగునీటికి అల్లాడుతున్న విషయాన్ని పలుమార్లు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టి శ్రీశైల సొరంగ మార్గానికి శంకుస్థాపన చేశారన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఎస్టి కోట కింద మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం వారు ఎల్లప్పుడూ పని చేస్తారన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అడుగుజాడల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయకు నడుచుకుంటూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. వారికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే శ్రీశైల స్వరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయిస్తారని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం లో అత్యధిక శాతం గిరిజనులు ఉన్న ప్రాంతం అన్నారు. రాష్ట్ర రాజధానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండ నియోజకవర్గానికి ఐటి కంపెనీ లాంటి సంస్థను తీసుకొచ్చినట్లైతే ఎస్సీ, ఎస్టీ, బడుగు ,బలహీన వర్గాల యువజన విద్యార్థులు ఉపాధి పొందుతారన్నారు.



## ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలను రాబట్టాలి. ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :11నేడు దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో కస్తూర్బా,మోడల్ స్కూల్ ఎమ్ ఈ ఓ లు ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మరియు కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు,ప్రహరీ గోడ నిర్మాణం ,తాగునీరు ,తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో వెలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ప్రతి బాలికల పాఠశాల మరియు కళాశాలల వద్ద ఇవ్ టీజింగ్,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి అదేశించి,అట్టి పరిసర ప్రాంతాలలో తన సొంత నిధుల నుంచి సి సి కెమెరాలు ఏర్పాటు చేయిస్తానాని హామీ ఇచ్చారు.

## దుర్గారావు ని శాలువా కప్పి అభినందించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, జూన్ 11, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం మాచర్ల. నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి 33,318 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ని రాయవరం నుండి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషిచేసిన నాయకులు, కార్యకర్తలు తరపున అభినందనలు తెలియజేసి, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ము కిరణ్ ,కొమ్ము సంజయ్ ,కడియం పౌలు,కొమ్ము రమేష్,కొమ్ము సుమన్, కొమ్ము రూబేను,మాచవరపు ప్రకాష్, మాచవరపు దిలీప్ కుమార్, యు. ఆనంద్ పాల్గొన్నారు.



## మహాలక్ష్మీ కంటి వైద్యాశాల వారి ఉచిత కంటి వైద్యశిబిరం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్.: 11పెన్షనర్స్ భవనం సేవాసదానంలో బుధవారం మహాలక్ష్మీ కంటి వైద్యశాల వనస్థలిపురం హైదరాబాద్ వారిచే పెన్షనర్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించు చున్నారు అని కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య ఈ రోజు జరిగిన కార్యవర్గం సమావేశంలో తెలియజేసినారు. అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ మాట్లాడుతూ అవసరం కలిగిన వారు ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డుతో రావాలని తెలియజేసినారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరం కలిగిన వారిని తమ వెంట హైదరాబాద్ తీసుకవెల్లి ఆపరేషన్ చేసి భోజనం వసతి, రవాణా వసతి కల్పించి దేవరకొండ చేరుస్తారు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి, ప్రభాకర్, పురుషోత్తం, మునిని వీరయ్య తదితరులు పాలుగోన్నారు.



## ఘనంగా రాళ్లబండి నర్సింగ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసంద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రాళ్లబండి నర్సింగ్ జన్మదిన వేడుకలకు స్థానిక భువనగిరి శాసనభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేకు కట్టింగు చేయించి, శాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలపటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపిటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,కాసుల సాయి గౌడ్,కట్ట వినోద్,రవీందర్ రెడ్డి,రామంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.





## బ్రహ్మారెడ్డి గెలుపు సందర్భంగా 101 కొబ్బరి కాయలు కొట్టిన టీడీపీ కార్యకర్త

జనసముద్రంన్యూస్, జూన్ 11, పల్నాడు జిల్లా,మాచర్ల టౌన్. నియోజకవర్గ ఎమ్మెల్యే గా బ్రహ్మానంద రెడ్డి గెలిస్తే 101 కొబ్బరికాయలు కొడతా అని టీడీపీ కార్యకర్త ఉప్పతోళ్ళ చెన్నకేశవులు మొక్కు కున్నారు. ఇక జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యే గా గెలవడం తో మండాది పోయే దారిలో గల ఆంజనేయులు స్వామి ఆలయం వద్ద 101 కొబ్బరికాలు కొట్టి వారి మొక్కును నెరవేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా కొమెర దుర్గారావు పాల్గొనగా కొంతమంది టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



## పల్నాడు ఎస్పీ గారి సూచనలు

జనసముద్రంన్యూస్, జూన్ 11, పల్నాడు జిల్లా. సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి వెళ్ళు వారికి మన పోలీసు వారు ఈ క్రింది సూచనలు తెలియజేయాలి. అవి: 1)ప్రతి నియోజకవర్గానికి 4 బస్సులు కేటాయించడం జరిగినది మరియు 150 పాసులు ఇవ్వడం జరిగినది. ప్రజలు పాసులు తీసుకొని బస్సులో మాత్రమే వెళ్ళవలెను. 2)ఈ విధంగా కాకుండా ఎవరైనా టూ వీలర్స్ లో కానీ, కార్లలో గాని, ఆటోలో గానీ, తుఫాన్ వెహికల్ లో కానీ వెళ్ళుటకు అనుమతి లేదు. అలా వెళ్లిన యెడల ఆ యొక్క వెహికల్స్ ని చెక్ పోస్ట్ ల వద్ద అపివేయ్యాలి. ఈ విషయాన్ని మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలియపరచాలి. 3) ఆ విధంగా ఆపిన వెహికల్స్ ని హోల్డింగ్ పాయింట్ లో వుంచాలి. కలెక్టర్ ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో హోల్డింగ్ పాయింట్స్ వద్ద %బాజుణ% స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయం ప్రజలకి తెలియజేయాలి. 4). ఒకవేళ పాస్ తీసుకొని స్వంత వెహికల్ లో వెళ్ళినా వారిని తాడేపల్లి లో ఆపి హోల్డింగ్ పాయింట్ లో వుంచుతారు. కావున , పాసులు వున్న అందరూ ఆ నాలుగు బస్సుల్లోనే మీటింగ్ ప్లేస్ కి వెళ్ళాలి. 5) బస్సులకు ఎడమ పక్క అద్దానికి పల్నాడు జిల్లా నియోజకవర్గం పేరు బస్సు సీరియల్ నంబర్ ఉన్న 1,1 స్టిక్కర్ అతికించాలి. దాని మోడల్ మీకు గ్రూప్ లో పెట్టడం జరిగినది. 6) ఆ నాలుగు బస్సులు ఎక్కడ నుండి బయలు దేరుతాయి , వాటి నంబర్స్ అన్నీ Sp కి తెలియజేయాలి.



## ఎంపీ లావు ని కలిసిన చిరుమామిళ్ళ

జనసముద్రంన్యూస్, జూన్ 11, పల్నాడు జిల్లా, నర్సరావుపేట. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు ని నర్సరావుపేట లోని ఆయన నివాసంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబుమర్యాద కపూర్వకంగా మంగళవారం కలిశారు. అనంతరం ఎంపీ ని శాలువాతో మధుబాబు సత్కరించారు .





## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం

రైల్వే కోడూరు నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 11

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు దాదాపు మూడు సంవత్సరాలుగా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రతినెల నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా 11/6 /2024న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలను ఏర్పాటు చేశారు మొదటగా చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేకమైన అన్నదానం ఏర్పాటు చేసి మూడు పూటలా ఉదయం అల్పాహారం టిఫిన్ పొంగలి వడ చట్నీ సాంబార్ మధ్యాహ్నం పులిహోర కలర్ రైస్ వైట్ రైస్ ఉల్లిగడ్డ కుర్మా సాంబార్ రసం గోంగూర పెరుగు చట్నీ ఏర్పాటు చేశారు సాయంత్రం ప్రత్యేకమైన ఆల్పాహారం టిఫిన్ ఏర్పాటు చేశారు ఇడ్లీ సాంబార్ ఇలాగే జీవనజ్యోతి ఆనంద నిలయమునకు దాదాపు మూడు సంవత్సరాలకు ప్రతినెల నెలలో మూడు రోజులు అన్నదానం జరిపిస్తున్న కువైట్ వారి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ దినదిన అభివృద్ధి చెందాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునకు అండగా నిలవాలని ప్రత్యేకంగా ధన్యవాదాలు ద్వారా తెలిపారుఇలాగా ఎవరైనా అన్నదానం జరిపించవలసిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించి ఒక వారం రోజులు ముందుగా నమోదు చేసుకొనవలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 970310575 5,9014184279, 7893 603901 8501005384

## దెందులూరు నియోజకవర్గం మూడోసారి గెలిసిన డైనమిక్ చింతమనేని ప్రభాకర్ లీడర్ అభినందనలు. ఎర్ర నాగమల్లేశ్వరరావు ఓరి అభిమానులు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 11 పెదవేగి మండలం/ జానంపేట ప్రకాష్ నగర్/ రేపు బుధవారం మూడవసారి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చింతమనేని ప్రభాకర్ గారికి మంత్రి పదవి ఇవ్వాలి.... ఎమ్మార్పీఎస్ లీడర్ ఎర్ర నాగమల్లేశ్వరరావు మాదిగ.....12వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి ప్రమాణస్వీకారం సందర్భంగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో అత్యంత కీలకమైన నియోజకవర్గాల్లో దెందులూరు నియోజకవర్గం నుండి మూడోసారి కూటమి నుండి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన గౌరవనీయులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ఊహించని విధంగా భారీ మెజార్టీతో విజయం సాధించిన ప్రభాకర్ గారికి ఆంధ్ర రాష్ట్ర నూతన క్యాబినెట్లో మంత్రిగా అవకాశం కల్పించాలని కాబోయే నూతన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఎమ్మార్పీఎస్ నేత ఎర్ర నాగమల్లేశ్వరరావు విజ్ఞప్తి చేశారు మంగళవారం సాయంత్రం జానంపేట ప్రకాష్ నగర్ గ్రామంలో పత్రిక విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతమనేని ప్రభాకర్ గారు దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి విషయంలో గాని తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయటం విషయంలోగాని దృఢ సంకల్పంతోపని చేయడమే కాకుండా నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండదండలగా ఉండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం ప్రతిపక్షంలో ఉండి అధికార పార్టీ వాళ్లు పెట్టిన ఇబ్బందులు భౌతిక దాడులను సైతం లెక్కచేయకుండా ఎదుర్కొంటూ కొన్నాళ్లపాటు జైలు జీవితం కూడా గడిపి కార్యకర్తలకు




అండగా ఉంటూ 2024 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికల్లో గెలుపునకై నిరంతరం ప్రజల్లో ఉంటూ మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించినటువంటి చింతమనేని ప్రభాకర్ గారికి తప్పకుండా నూతన క్యాబినెట్లో ఆయనకు మంత్రి పదవిని కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల కొండలరావు గుంజే శ్రీను పిట్ల రామస్వామి పిట్ల కొండలరావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.... సామాజిక ఉద్యమ నమస్కారాలతో... ఎర్ర నాగమల్లేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులు దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం .. జై చింతమనేని జై చంద

## ప్రజాగ్రహంతో నియంత పాలనంతమై నేడు ప్రజలు కోరుకున్న పరిపాలన ప్రారంభం

### చంద్రబాబు సారధ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి

### తెలుగుదేశం రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి ఎన్ .రమాకాంత్ రెడ్డి అనుచరుడు, బొగ్గుల తిక్కన్న

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : ప్రజాగ్రహంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియంత పాలన అంతమై నేడు చంద్రబాబు ప్రమాణస్వీకారంతో ప్రజలు కోరుకున్న పరిపాలన ప్రారంభమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి అనుచరుడు బొగ్గులు తిక్కన తెలిపారు, రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు తిక్కన్న మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా భయం గుప్పట్లో బ్రతికిన ప్రజలు వజ్రాయుధం లాంటి ఓటుతో ప్రతీకారం తీర్చుకున్నారని భావవ్యక్తీకరణ స్వేచ్ఛ హరించే విధంగా విచారణ సంస్థలను చెప్పులు పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జగన్ సర్కార్ కు చైతన్యం కలిగిన ప్రజలే ఇంటి ముఖం పట్టించడం చారిత్రాత్మక విజయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆమడ దూరంలో అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబునాయుడు న్యాయం చేస్తారని ప్రజలు పూర్తిగా విశ్వసించారన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిన జగన్ కు ఈ తీర్పు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా నాటకాలు ఆడిన వైసీపీ ప్రభుత్వం అదే సమయంలో ల్యాండ్ సాండ్ లిక్కర్ మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని రూల్ ఆఫ్ లా ఎక్కడ అమలు జరగకుండా రాజ్యాంగానికి చట్టాలు అతిథులుగా రాజ్య హింసకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డికి ఆయన చుట్టూ చేరిన భజన నాయకులకు ఈ ప్రజా తీర్పు జీవితంలో గుర్తుండిపోతుందని ఆయన తెలిపారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును పక్కనే కూర్చున్న పెట్టుకున్న సీఎం జగన్ కు శిరోమండలం చేసిన తోట త్రిమూర్తులకు వంటి నాయకులకు సీట్లు ఇచ్చిన జగన్ కు ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలు గూబ గుయ్యమనేలా గుణపాఠం చెప్పారన్నారు రాష్ట్రంలో వైసిపి ఘోర పరాజయం నియంతృత్వానికి నిరంకుశ తత్వానికి చెంపపెట్టు అన్నారుఅప్రాజస్వామికంగా జగన్ సర్కార్ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కూడా వైసిపి పతనానికి నాంది పలికిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను ప్రతిపక్షాలను ప్రజాసంఘాలను ప్రజాస్వామ్య వాదులను ప్రజలను అణిచివేయాలని చూస్తే ఫలితాలు ఈ విధంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు సారథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలైన ప్రజలుకు, ఎస్సీ ఎస్టీ , బిసి.మైనార్టీ కార్పొరేషన్లు ద్వారా వచ్చే నిధులను



పునరుద్ధరించడంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని ,మేనిఫెస్టో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థిక స్వావలంబన చెకూరుతుందని మెగా డీఎస్సీ తో పాటు 20 లక్షల ఉద్యోగాల ఫైల్ పై మొదటి సంతకం చేయడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించి ఉద్యోగాలు పొందుతామన్న ఆశ నెరవేరుతుందని, తల్లికి వందనం పేరుతో విద్యార్థుల చదువులు కు,జీవితం ధోకా ఉండదని,18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నేలకు 1500 రుపాయలు అకౌంట్లకు వేయడం ద్వారా మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, రైతులకు సాగునీరు తాగునీరుతో పాటు వేదవతి గుండ్రేవుల జలాశయాలు నిర్మాణాలకు రూపకల్పన జరుగుతుందని రైతులకు గిట్టుబాటు ధర ఉందని నాణ్యమైన విత్తనాలతో పాటు పంటలకు కూడా సరసమైన ధరలు ఇవ్వడం చంద్రబాబుకే చెందుతుందని, ఆయన తెలిపారు అలాగే చంద్రబాబు మోదీ నాయకత్వంలో ఎస్సీ ప్రజల చిరకాల కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ కూడా చట్టబద్ధంగా కార్యరూపం ధలుస్తుందని తెలిపారు ,వికలాంగులకు , వృద్ధులకు4000,6000 ఫించన్లు తో,,పాటుఅన్ని వర్గాల ప్రజలకు విద్య ఉద్యోగ, రాజకీయ ఉపాధి రంగాల్లో సామాజిక న్యాయంతో పాటు సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు సారధ్యంలో జరుగుతోందన్న ఆశభావంఆయన వ్యక్తం చేశాడు.

## దోమలు మానవాళికి ప్రధాన శత్రువు. డాక్టర్ మల్లికార్జున వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 11 దోమలు మానవాళికి ప్రధాన శత్రువులుగా పరిణ మించయని, దోమల ద్వారా మలేరియా డెంగు తదితర అనారోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి దోమల నిర్మూలన ప్రజల భాగస్వామము తోనే సాధ్యపడుతుందని,దో మల నిర్మూల ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ సూచించారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదవేగి ఆశాడే కార్యక్రమంలో "మలేరియా వ్యతిరేక మాసొస్తవ" కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో జ్వరాలు ప్రభు లే అవకాశం ఉంది కాబట్టి జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యునిచే పరీక్షించుకుని వైద్య చికిత్స పొందాలని సూచించారు ,అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ మంచి నీటిలో పెరిగి మన గృహాల్లో ఉండి మన రక్తాన్ని తాగి మనకే ప్రమాదకరమైన, ప్రాణా%శీ%తకమైన డెంగు, మలేరియా,చికెన్ గునియా, మెదడవాపు మొదలు అంటు వ్యాధులు వ్యాప్తి చేసే దోమలు మనకు నిజమైన శత్రువులు అని, దోమలు పెరిగే స్థలాలైనా నీటి నిల్వ ప్రాంతాలు డ్రమ్ములు, మూతలు లేని నూతులు, టైర్లు,పగిలిపోయిన వస్తువులు, కొబ్బరి బొండాలు,సంపులు, రుబ్బురోలు, ఎయిర్ కూలర్స్,ఫ్రిజ్ వెనుక బాక్సు మొదలగు స్థలాలలో దోమలు పె రుగుతాయి కాబట్టి ప్రజలందరూ వారానికి ఒకటి లేక రెండుసార్లు నీటి నిలువ ప్రాంతాల్లో క్లీన్ చేసుకోవాలని పనికిరాని వస్తువులు విసర్జించాలని సాయంత్రం




సమయంలో కిటికీలు, దోమతెరలు, మస్కిటో కాయిల్స్, వాడాలని దోమల వ్యాప్తిలో అరికట్టుట్లో ప్రజలు సహకరించాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల డాక్టర్ పూర్ణిమ డాక్టర్ మాధవి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంగమ్మ హెల్త్ సూపర్వైజర్స్ రమేష్, యామిని,సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ ఎం శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుఝ



## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వగా కలిసిన కారంపూడి ఎన్డీఏ కూటమి సభ్యులు

జనసముద్రంన్యూస్, జూన్11, పల్నాడు జిల్లా, మాచర్ల నియో జకవర్గం, కారంపూడి. సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంటు సభ్యులుగా అధిక మెజార్టీతో గెలుపొందిన లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల అసెంబ్లీ కి అధిక మెజార్టీతో గెలుపొందిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి కారంపూడి ఎన్డీఏ కూటమి తరుపున నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొంగర లక్ష్మీనారాయణ, కర్ణ సైదారావు, వడ్లమూడి హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులు భవిరిశెట్టి రామారావు , వందనపు రామాంజి ,బిజెపి రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్ శెట్టి హనుమంతరావు, బిజెపి కారంపూడి మండల ప్రధాన కార్యదర్శి కజ్జం పెద్ద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వంట కార్మికులకు గౌరవ వేతనం ఇవ్వాలని వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస గౌరవ వేతనం 10 వేలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని కోరారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దన్నారు.